కర్నూలు | నంద్యాల
వార్త
25 జూలై, 2024 గురువారం పేజీలు 4

# సిఎం చంద్రబాబు పట్టుదల కేంద్రం ప్రొత్సాహంతో రాష్ట్ర అభివృద్ధి : మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, జూలై 24, ప్రభాతవార్త:** సీఎం చంద్రబాబు నాయుడు అలోచన విధానంతో రాష్ట్రాన్ని పారిశ్రామికాభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి వరాలు జల్లు కురిపించడం సానుకూల పరిణామని చెప్పారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం మరిన్ని ప్రాజెక్టులు, సంస్కరణలు అమలు చేయాలన్నారు. గతంలో ఎన్నడు లేనంతగా రాష్ట్రానికి నిధులు కేటాయించడం సంతోషించదగ్గవిషయమని మంత్రి టీజీ అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో టిడిపి పార్టీ బలపడిన ప్రభావమే బడ్జెట్‌లో రాష్ట్రానికి అవసరమైన వనరులుపొందడంలో కీలక పాత్ర పోషించదని తెలిపారు. పారిశ్రామికాభివృద్ధిని ప్రొత్స హించేం దుకు వీలుగా విశాఖపట్నం -చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని కొప్పర్తి, హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌లోని ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హాబ్‌లో నీరు, విద్యుత్, రైల్వే రహదారి వంటి మౌలిక వసతులకు నిధులు అందించేందుకు బడ్జెట్‌లో హామి ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ ప్రోత్సా హంతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# వచ్చే విద్యాసంవత్సరం లోపు మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి కావాలి

**- జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా**

**ఆదోని,జూలై 24,ప్రభాతవార్త :** వచ్చే విద్యాసంవత్సరం లోపు మెడికల్ కళాశాల నిర్మాణాల పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణ సమీపంలో జరుగుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మెడికల్ కళాశాల సమగ్ర స్వరూపం,నీటి సరఫరా తదితర అంశాలను మ్యాప్ ద్వారా పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కళాశాల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా కలెక్టర్ రంజిత్‌భాషా విలేకర్లతో మాట్లాడుతూ మెడికల్ కళాశాల నిర్మాణాలను పరిశీలించామని తెలిపారు. మెడికల్ కళాశాలకు సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ రెండు విభాగాలు పూర్తి అయ్యాయన్నారు. వీటితో పాటు హాస్టళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిలో ఒకటిపూర్తి కాగా ఇంకొకటి పైకప్పు స్థాయి వరకు వచ్చిందన్నారు. రానున్న విద్యాసంవత్సరం నాటికి పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించామన్నారు. కళాశాలకు అవసరమైన నీటి సరఫరా కోసం రూ.30కోట్లతో ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని అందుకు సంబంధించిన అనుమతులు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. అలాగే కళాశాల నిర్మాణాలు పూర్తయిన తదుపరి కేంద్ర బృందం పరిశీలించి,విద్యా సంవత్సరం ప్రారంభానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్,ఆదోని సబ్ కలెక్టర్ మెడికల్ కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. జిల్లా కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ,ఏపిఎంఎస్ఐడిసి ఈఈ శ్రీనివాసరెడ్డి,తహశీల్దార్ హసీనా సుల్తానా,ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# నిండుకుండలా.. తుంగభద్రమ్మ..!

**- 10గేట్ల ద్వారా నదికి నీరు విడుదల**

**హొళగుంద,జూలై 24,ప్రభాతవార్త :** కర్ణాటక ప్రాంతంలోని హొస్పేట్ పట్టణంలోని పరిసర ప్రాంతాల్లో నిర్మించిన తుంగభద్ర జలాశయానికి భారీగా వరదనీరు వచ్చిచేరడంతో బుధవారం 10గేట్ల ద్వారా నదిలోకి నీటిని విడుదల చేసినట్లు తుంగభద్ర డ్యాం అధికారులు తెలిపారు. ఎగువన కురుస్తున్న అగుంబే, కీర్తనహళ్లి, మలనాడు, చికుమంగళూరు, శివమొగ్గ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు టిబి డ్యాంకు భారీగా నీరు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం నీటి నిల్వ 1630.75 ఉందని నిల్వ సామర్థ్యం 105.788టిఎంసి ఉండగా ప్రస్తుతం 96.914టిఎంసిల నీరు ఉందన్నారు. సగటు ఇన్‌ఫ్లో గత 24గంటల్లో 84115క్యుసెక్కులు ఉండగా ప్రస్తుత ఇన్‌ఫ్లో 78300క్యుసెక్కులు ఉందని బోర్డు అధికారులు తెలిపారు. తుంగభద్ర డ్యాంకు రోజురోజుకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో వల్ల నదికి 10గేట్ల ద్వారా ఔట్‌ఫ్లో రూపంలో 9వేల క్యుసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అలాగే 20500క్యుసెక్కులకు పెంచబడతాయని తెలిపారు. నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోర్డు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



# అసాంఘిక కార్యకలాపాలకు.. పాల్పడితే కఠిన చర్యలు

**- పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయండి**
**- జిల్లా ఎస్పి బిందు మాధవ్ ఐపిఎస్**



**ఆలూరు,జూలై 24,ప్రభాతవార్త**
ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి బిందు మాధవ్ ఐపిఎస్ హెచ్చరించారు. బుధవారం సాయంత్రం ఆలూరు పోలీస్‌స్టేషన్‌ను ఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఎస్పి బిందు మాధవ్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరమే స్పందించి సేవలందించాలన్నారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయనతో పాటు సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ ఓబులేషులు వున్నారు.



# విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేయండి

**- ఎమ్మెల్యే పార్థసారథి**



**ఆదోని,జూలై 24,ప్రభాతవార్త :** ఆదోని అసెంబ్లీలో 5 ప్రభుత్వ హైస్కూల్స్,జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పార్థసారథి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ని కోరారు. బుధవారం ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ సమయంలో ఎమ్మెల్యే పార్థసారథి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆదోని అసెంబ్లీలో నూతనంగా ఏర్పాటు చేయాల్సిన విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించిన నివేదికను సమర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని పట్టణంలో ఉన్న ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలు మూతపడడం విచారకరమన్నారు. అలాగే ఆదోని మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడా ఏర్పాటు చేసే ఆవశ్యకత ఎంతైనా ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి విద్యాలయాల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# అన్న క్యాంటీన్ ఏర్పాటుకు పరిశీలన

**నందికొట్కూరు,జూలై 24,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆగష్టు 15 నుండి అన్న క్యాంటీన్లు ఏర్పాటుకు సిద్దం కావడంతో నందికొట్కూరులో అన్న క్యాంటీన్ పెట్టేందుకు మున్సిపల్ కమీషనర్ అనుపమ, మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి భవనాన్ని బుధవారం పరిశీలించారు. మార్కెట్‌లో అప్పటి టిడిపి ప్రభుత్వం క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు భవనాన్ని అన్ని హంగులతో నిర్మించారు. అయితే వైకాపా అధికారంలోకి రావడంతో ఆభవనాన్ని సచివాలయంగా వాడుకున్నారు. తిరిగి టిడిపి అధికారంలోకి అదే భవనంలో క్యాంటీన్ పెట్టాలని పాలకులు అధికారులు నిర్ణయించారు.



# ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు.. వైద్యసేవలు అందించండి

**- పేషెంట్ల నుండి రుసుం వసూలు చేస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టరు రాజకుమారి**

**నంద్యాల, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధిః**
ఎన్టీఆర్ వైద్యఆరోగ్యసేవ ట్రస్ట్ కింద నిరపేద రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టరు జి రాజకుమారి, జిల్లా కో-ఆర్డినేటర్ రూపేంద్రనాథ్‌రెడ్డిని అదేశించారు. బుధవారం కలెక్టరేట్ చాంబర్‌లో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ సభ్యులతో డిస్ట్రిక్ డిస్సినరి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ కింద నిరుపేదల నుండి ఎలాంటి రుసుం వసూలు చేయకుండా నాణ్యమైన వైద్యచికిత్సలు అందించాలన్నారు. జిల్లాలో 25 కార్పొరేట్ అసుపత్రులు, 11 సామాజిక ఆరోగ్యకేంద్రాలు, 2 ఏరియా ఆసుపత్రులు, 50 ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలు, 13 దంత వైద్యశాలలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులలో ప్రభుత్వం సూచించిన 3257 వ్యాధులకు కార్పొరేట్ తరహాలో ఉచిత వైద్యం అందించాలన్నారు. వైద్యసేవలు పొందిన రోగుల నుండి పెండింగ్‌లో ఉన్న ఫిడ్‌బ్యాక్ రిపోర్టులు త్వరితగతిన స్వీకరించాలన్నారు. వైద్యసేవలు పొంది డిశార్చ్‌అయి వెళ్లిన రోగులకు ఎన్టీఆర్ అసరా కింద అవసరమైన మందులతో పాటు విశ్రాంతి సమయంలో జీవన భృతి కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ కింద ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల సామార్థ్యన్ని పెంచి ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయాన్ని ఆసుపత్రి అభివృద్ధికి వినియోగించాలని ఆమె అదేశించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డెంగ్యూ కేసులు నమోదు అయ్యే నేపధ్యంలో ప్లేట్లెట్స్ గుర్తించే రిఫ్రిజిరేటర్ సెంట్రిఫ్యూజ్ మిషన్‌కు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే ఇవ్వాలన్నారు.శాంతిరాం ఆసుపత్రి, సాయిమల్టీ ఆసుపత్రి ఉదయానంద ఆసుపత్రుల్లో వచ్చిన ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ కింద ఉచిత వైద్యసేవలు అందించి పేషెంట్ల నుంచి వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించే విధంగా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్నిసామాజిక ఆరోగ్యకేంద్రాల్లో రోగులకు పోషక ఆహారపదార్థాల పంపిణిపై ప్రతేయకశ్రద్ధ తీసుకొని డిసిహెచ్‌ఎస్‌ను అదేశించారు. అన్నిసామాజిక ఆరోగ్యకేంద్రాల్లో రోగులకు పోషకాహార పదార్థాల పంపిణిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిసిహెచ్‌ఎస్‌ను అదేశించారు. అలాగే అన్ని ఆసుపత్రుల నిర్వహణకు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధుల నుండి వినియోగించుకోవాలని ఆమె అదేశించారు. ఈసమావేశంలో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ కమిటీ సభ్యులు డిసిహెచ్‌ఎస్ జఫ్రుల్లా, డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ తదతరులు పాల్గొన్నారు.



# కస్తూరీబా గాంధీ పాఠశాలను సందర్శించిన.. జిల్లా విద్యాధికారి

**కోసిగి, జూలై 24, ప్రభాతవార్త**
కోసిగిలోని కస్తూరీబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి శ్యాముల్ సందర్శించారు.. బుధవారం జిల్లా అధికారి వెంట మండల విద్యాధికారులు మొయినుద్దీన్, నాగేశప్పలు కలసి కస్తూరీబా పాఠశాలను తనిఖీ చేసారు..ఈ సందర్బంగా ఆయన పాఠశాలను కలయతిరిగి అన్ని తరగతులను పరిశీలించారు.. ఒక తరగతి గదిలోకి వెళ్లి బాలికలతో ముచ్చటించారు..పాఠశాలలోఅన్ని సదుపాయాలు ఉన్నాయా అంటూ ఆరా తీసారు.. వచ్చే విద్యా సంవత్సరంకు సంబందించి పదో తరగతి పరీక్షలు కఠినంగా ఉంటాయని అందుకే ప్రతి ఒక్కరు కష్టపడి చదవాలన్నారు..హాస్టల్ వసతి గురించి అడిగి తెలుసుకున్నారు.. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి అసంపూర్తిగా ఉన్న భవనాలను, తరగతి గదులను పరిశీలించి పనులు వెంటనే చేపటాలని సూచించారు.. పాఠశాలలోని బాలికలకు సంబందించి యూనిఫామ్‌లు రెండు రోజుల్లో వస్తాయని వాటిని అందరు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.. అనంతరం గ్రామంలోని వివిధ సచివాలయాలను సందర్శించి అందులో విధులునిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు.. అక్కడి రికార్డులను పరిశీలించారు..కోసిగి మండలానికి తాను స్పెషల్ ఆఫీసర్ అని వారంకొకసారి తప్పకుండా కోసిగికి వస్తానని ఎక్కడ కూడా తనకు ఫిర్యాదులు అందకుండా చూసుకోవాలని హెచ్చరించారు..
ఈ కార్యక్రమంలో కస్తూరీబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ షాబానా అజ్మీనా, పాఠశాల సిబ్బంది, ఎంఆర్‌సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



# హైవే పనులు వేగవంతం చేయండి



**పాములపాడు, జూలై 24, ప్రభాతవార్తః**
నేషనల్ హైవే పనులను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు విష్ణుచరణ్ అన్నారు. బుధవారం పాములపాడులో హైవే పనుల్లో భాగంగా భూములు కోల్పోయిన బాధితులతో మాట్లాడారు. అనంతరం సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. జాతీయ రహదారి పనుల నిరా ్మణంలో భూసేకరణకు ఎంతవరకు కొలతలు వేశారని రెవిన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైవే నిర్మాణ పనులకు తాము వ్యతిరేకం కాదని న్యాయం చేయాలని బాధితులు జేసికి విన్నవించారు. రైతుల భూములు ఎంత అవసరమో కొలతల ప్రకారం అంతే సేకరించాలని సూచించారు. జేసి వెంట ఆత్మకూరు ఆర్డీఓ దాసు, తహాశీల్దార్ వెంకటరమణ, డిప్యూటి తహాశీల్దార్ పఠాన్ బాబు, విఆర్వోలు ముర్తుజా, కలిముల్లా తదితరులు ఉన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల క్రైం, జూలై 24, ప్రభాతవార్తః**
ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘీసే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా హెచ్చరించారు. నిత్యం రద్దీగా ఉండే రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని వాహనదారులు పోలీస్ సూచనలు పాటిస్తు సురక్షిత గమ్యస్థానం చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడపడం నేరమన్నారు. ఏవరైనా వాహనదారుడు లేదా తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు సంభవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవింగ్ చేస్తు మైనర్లు పట్టుబడితే వాహనాలు ఇచ్చిన వారికి, యజమానులు తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే అందుకు పూర్తి బాధ్యత వాహనదారుడే వహించాల్సి ఉంటుందన్నారు. ప్రమాదానికి గురైే ఇన్సురెన్స్ పొందడంలో ఇబ్బందులు తలెత్తాయనా ్నరు. రోడ్డు ప్రమాదాలు జరిగినా, రహదారులపై ఇబ్బందికరమైన వాహనలు నిలిపినా వెంటనే 100కు సమాచారం చేరవేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారులపై స్పీడ్ గన్స్‌తో వేగనియంత్రణ కృషిచేయాలన్నారు. డ్రంక అండ్ డ్రైవ్ మైనర్లపై ప్రధానంగా దృష్టి ఉంచాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు సీట్‌బెల్టు పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. డ్రైవింగ్ చేస్తు వాహనం నడపడం నేరమన్నారు. పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో వెళ్లరాదన్నారు.



# చిన్నమ్మ పరువు కోసం కత్తిపోట్లతో నిండు ప్రాణం బలి

: మీడియాకు వివరాలు వెల్లడించిన అర్బన్ సీఐ లక్ష్మీనారాయణ, రూరల్ సీఐ నాగభూషణ్,
: హత్య చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఆత్మకూరు పోలీసులు
: తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన ముద్దాయిలుగా గుర్తింపు
: మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**ఆత్మకూరు జులై 24 ప్రభాతవార్త**

చిన్నమ్మ పరువు కోసం కొడుకు వరస అయిన ఓ వ్యక్తి కత్తిపూట్లతో ఓ నిండు ప్రాణాన్ని బలి తీయడం జరిగిందని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణ్ అర్బన్ సీఐ లక్ష్మీనారాయణ బుధవారం పట్టణంలోని మీడియా ముందు పాములపాడు మండలం ఇస్కాల గ్రామానికి చెందిన జూపల్లి చిన్న లింగస్వామి హత్య కేసుపై భార్య అయినా జూపల్లి చిట్టెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హత్య చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని మీడియా ముందు పలు వివరాలు వెల్లడించారు ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆత్మకూరు సబ్ డివిజన్ పోలీస్ డివిజన్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కేసు విచారణ చేపట్టడం జరిగిందని అన్నారు. ఈనెల 19వ తేదీన అర్ధరాత్రి హత్యకు గురైన జూపల్లి చిన్న లింగస్వామి అనే వ్యక్తి నీ చెలిమిళ్ళ గ్రామానికి వెళ్తున్న రోడ్డు గల తెలుగు గంగ బ్రిడ్జిపై గుర్తు తెలియని వ్యక్తులు అతికిరాతకంగా పదునైన ఆయుధంతో పొడిచినట్లు పోలీసుల విచారణలో తేలిందని వివరించారు పాములపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ముద్దాయిల కోసం గాలింపు చర్యలు చేపట్టడంతో జూపల్లి చిన్న లింగస్వామి గల పలు కారణాలు వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు చిన్నమ్మ పరువు కోసం తన



స్నేహితులతో కలిసి ఆంధ్ర తెలంగాణకు చెందిన కొందరు ముద్దాయిలు ఈ హత్య చేసినట్లు గుర్తించామని వివరించారు తన స్నేహితులైన జూపల్లి చాకలి శేఖర్ బోయ మద్దిలేటి చాకలి సందీప్, తో పాటు మరికొందరు ముద్దాయిలను బుధవారం బానకచర్ల హేడ్ రెగ్యులేటర్ దగ్గర అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగిందని అన్నారు ఈ కేసును చేదించిన జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు పాములపాడు ఎస్సై అశోక్ కొత్తపల్లి ఎస్సై హరిప్రసాద్ లను సీఐ లు అభినందించారు.

## ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలి

**దేవనకొండ,జూలై 24,ప్రభాతవార్త :**



ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం తెర్నేకల్ గ్రామానికి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు విజిట్ చేయడం జరిగింది. బస్టాండ్‌లోని మెయిన్ రోడ్డు,పుల్లాపురం రస్తా,వడ్డెగేరి,తెల్లవంక,మసీదు ముందు,ఎస్‌సి కొత్తకాలనీ,ఎస్‌సి బాలికల వసతి గృహం,జిల్లా పరిషత్ పాఠశాలలో మద్యాహ్నం భోజనంను పరిశీలించారు. గ్రామంలో నీరు నిల్వ ఉన్న చోట డెంగ్యూ,మలేరియా,కలరా వ్యాధులు ప్రబలకుండ ఆయిల్ బాల్స్ ను,బ్లీచింగ్ పౌడర్‌ను వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్,ఎంపిడిఓ ఇదృష్ భాషా, ఈఓపిఆర్‌డి సూర్యనారాయణ,పంచాయతీ కార్యదర్శులు రాముడు,సునీత,విఆర్‌ఓ మునీర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ గోపాల్,సచివాలయ సిబ్బంది,హెల్త్ డిపార్ట్‌మెంట్,టిడిపి నాయకులు చిన్నరాముడు,చిన్న తిమ్మప ్ప,వెంకన్న,నాగేష్,రాజు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు చదువుకుని ఉన్నత శికరాలకు ఎదగాలి



**హోళగుంద,జూలై 24,ప్రభాతవార్త**

ప్రతిఒక్కరు మంచిగా చదువుకుని ఉన్నత శికరాలకు ఎదగాలని ప్రిన్సిపల్ ప్రవీణ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నోట్‌బుక్స్,బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ప్రతిఒక్క దానిని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు. విద్యతో ఏదైనా సాధించవచ్చుని కావున ప్రతి విద్యార్థి మంచిగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనివర్శిటిని అభివృద్ధి చేయండి : ఎస్ఎఫ్ఐ

**కర్నూలు విద్య, జూలై 24, ప్రభాతవార్తః**



రాయలసీమ యూనివర్శిటిని కాపాడుకుందామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ యూనివరి ్శటిని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్శిటిలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీచేయాలనికోరారు. యూనివర్శిటి అభివృద్ధి కోసం రూ.200 కోట్లు కేటాయించాలని నూతన కోర్సు లను ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్శిటిలో నెలకొన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా ఇంచార్జ్ వీసిగా నియమితులైన ఎన్‌టికె నాయక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాయలసీమ యూనివర్శిటి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం యూనివర్శిటి కన్వెనింగ్ కమిటీ ఎన్నుకున్నారు. యూనివర్శిటి కన్వీనర్‌గా రామకృష్ణ, కో-కన్వీనర్‌గా మౌలాలి, సందీప్ నాయక్, గణేష్, అభి, రాజేష్, రాజు, దానియేలు, రవి, అలి తదితరులను ఎన్నుకున్నారు.

## అయ్యంకి వెంకటరమణయ్య జయంతి వేడుకలు

– వెల్దుర్తి గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుని జయంతి వేడుకలు..

**వెల్దుర్తి,జులై24,ప్రభాతవార్త**



స్థానిక శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి కవితబాయి ఆధ్వర్యంలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి ఆమె హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హారిసింహా నాయుడు, లెక్చరర్, సినీనటుడు దివాన్‌వలితో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాటా ్లడుతూ గ్రామ గ్రామాన గ్రంథాలయాలు ఏర్పాటుచేసి నాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఆ మహానుభావుడు అయ్యంకి వెంకటరమణయ్య అన్నారు.నేడు ప్రతి ఒక్కరు ఆయనను స్మరించుకోవాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కవితబాయి,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హారిసింహానాయుడు,లెక్చరర్,సినీనటుడు దివాన్‌వలి ,పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## పొలంబడితో అధిక దిగుబడి : ఏడీఏ రాజశేఖర్



**నంద్యాల టెక్కె, 24 జూలై, ప్రభాతవార్త:**

పొలంబడితో అధిక దిగుబడిని సాధించవచ్చని సహాయ వ్యవసాయ సంచాలకులు దార రాజశేఖర్ తెలిపారు. నంద్యాల మండలం చాబోలు గ్రామంలో బుధవారం ఖరీఫ్‌లో వరి పంటలో మేలైన వ్యవసాయ సాగు పద్ధతులతో పొలంబడి కార్యక్రమంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో ఏడీఏ రాజశేఖర్ మాట్లాడుతూ పొలంబడి సదస్సు లో అధికారులు సూచించే పద్ధతులు పాటించడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. రసాయన మందుల వాడకం లేని పంటలు సాగుచేయడం ద్వారా పండించిన పంటను బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విక్రయించుకునే అవకాశం ఉంటుందన్నారు. మేలైన సాగు పద్ధతులతో పంట పండించే ఉత్పత్తులకు ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్ పొందే అవకాశం ఉంటుందని, వ్యవసాయ అధికారులు సూచించిన పద్ధతులతో రైతులు పంటలు సాగు చేసుకోవడానికి గ్రామ వ్యవసాయ సహాయకుని వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం



**బనగానపల్లెరూరల్, జూలై 24, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని స్థానిక పెండేకంటినగర్ ఆవరణంలో గల శ్రీ చైతన్య అకాడమిక్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ ధాత్రీ ఇంగ్లిష్ మీడియం స్కూల్ నందు బుధవారం గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ చైతన్య అకాడమిక్ వారు నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా బనగానపల్లె బ్రాంచ్ నందు పాఠశాల ఏజీఎం సురేష్ విద్యార్థు లచేత ప్రదర్శన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు గ్రీన్ ఇండియా మిషన్ గురించి నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు బనగానపల్లె అర్బన్ సీఐ గంటా సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల రీజనల్ ఇన్‌చార్జ్ కోటయ్య చౌదరి మరియు అకాడమి కో ఆర్డినేటర్ గోవిందు మరియు ప్రిన్సిపాల్ సుమలత, వైస్ ప్రిన్సిపాల్ సమీర్ కుమార్, అకాడమిక్ డీన్ హరిష్‌లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**చాగలమర్రి, జూలై 24, ప్రభాతవార్త:**

చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు హ్యాండ్‌బాల్, యోగాలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటయ్య తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20, 21వ తేదిల్లో ఆళ్లగడ్డలో జరిగిన జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ జూనియర్స్ విభాగంలో బాల నరసింహుడు, సబ్ జూనియర్స్ విభాగంలో ఉస్మాన్, పందు, యోగా పోటీల్లో 12 నుండి 14 సంవత్సరాలలోపు విభాగంలో అఖిల్ కుమార్, 14 నుండి 16 సంవత్సరాలలోపు విభాగంలో సాజిద్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఆగస్టులో గుంటూరు, కదిరిలల్లో, యోగాకు ఎంపికైన విద్యార్థులు సెప్టెంబర్‌లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయిలో పోటీలకు నంద్యాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం కోటయ్య, పీడీ దాదాపీర్, పీఈటీ భారతి, ఉపాధ్యాయులు శాస్త్రి, మహబూబ్‌బాషా, హరినాథ్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, మోహన్‌రాజు, సూర్యబాబు, బాలయ్యలు అభినందించారు.

## బదిలీ పై వెళ్లిన తహసీల్దార్‌కు సన్మానం

**చాగలమర్రి, జూలై 24, ప్రభాతవార్త:** చాగలమర్రి మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రమణమ్మను కడప జిల్లాకు బదిలీ చేశారు. బుధవారం తహసీల్దార్ రమణమ్మను బదిలీ చేయడంతో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రమణమ్మను శాలువకప్పి పూలమాలలువేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేసినందుకు ఆమెను అభినందించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్, వీఆర్వోలు శ్రీనివాసులు, శారద, టీడీపీ నాయకులు చోటు, ఓబయ్య, జగదీశ్వరరెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధి సర్వేను నిర్వహించండి

**బనగానపల్లెరూరల్, జూలై 24, ప్రభాతవార్త:**



టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నరాజుపాలెం తండా, టంగుటూరు మరియు ఇల్లూరుకొత్తపేట గ్రామాల్లో డిస్ట్రిక్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.తేజస్విని గ్రామాల్లో బుధవారం పర్యటించి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ టి.తేజస్విని మరియు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ ఎవరికైనా చర్మం మీద మచ్చలు, స్పర్శలేని మచ్చలు అలాగే పూర్తిగా కళ్లు మూసుకుపోవడం, కనురెప్ప వెంట్రుకలు రాలిపోవడం, చేతుల్లో వస్తువులు జారిపోవడం, చెప్పులు కాళ్లల్లో జారిపోవడం అలాంటి లక్షణాలు ఉంటే ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లకు తెలియజేయాలన్నారు. అలాగే ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధి కేసులు గుర్తించి మెడికల్ ఆఫీసర్‌కు తెలియజేయాలని సూచించారు. తదనంతరం డాక్టర్లు తేజస్విని, శివశంకరడులు ఆయా గ్రామాలను పర్యవేక్షించి కుష్టు వ్యాధి సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో రామచంద్రారెడ్డి, ఎంపీహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ అయ్యమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి, పసుపల, టంగుటూరు, కొత్తపేట గ్రామాల ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికి కృషి

**చాగలమర్రి, జూలై 24, ప్రభాతవార్త:** మండలంలోని జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని బ్రాహ్మణపల్లె గ్రామ సర్పంచ్ మేట్ల మహేశ్వరి, జనసేన నాయకుడు బొల్లవరం శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. బుధవారం గ్రామంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో జనసేన పార్టీలో చేరేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని అందువల్లనే తమ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలతో జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. తాలుకా జనసేన పార్టీ ఇన్‌చార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల బ్రదర్స్ ఆదేశాల మేరకు చాగలమర్రి మండలం బ్రాహ్మణపల్లె గ్రామంలో, మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ సభ్యత్వ నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో సర్పంచ్‌తోపాటు సర్పంచ్ భర్త హరినాథరెడ్డి, వారి అనుచరులు జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు క్రియాశీలక పార్టీ కార్యకలాపాల్లో కూటమి ప్రభుత్వ పాలన విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరుగుతుందని వారు తెలిపారు.

## అనారోగ్యంతో గ్రామసేవకుడు మృతి

**క్రిష్ణగిరి,జూలై24,ప్రభాతవార్త :** మండల పరిదిలోని తొగర్చేడు గ్రామసేవకుడిగా పనిచేస్తున్న తలారి వెంకటరాముడు(62) అనారోగ్యంతో మృతి చెందినాడు.ఈ మరణవార్త విషయం తెలిసిన వెంటనే మండ లంలోని గ్రామసేవకులు గ్రామానికి చేరుకొని ఆయన మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి ని వాళులు అర్పించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ప్రభుత్వం నుంచి అందిం చే అన్ని రకాల సహాయ సహాకారాలను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తలారి వెంకట రాముడు,మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– మండల అభివృద్ధి అధికారి రామారావు,వైద్యులు సుజాత,కార్తీక్

**పత్తికొండ,జూలై 24,ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అభివృద్ది అధికారి రామారావు,వైద్యులు సుజాత,కార్తీక్‌లు అన్నారు. డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని హైస్కూల్ విద్యార్థులతో కలిసి డెంగ్యూ,డయేరియాపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దోమలు కుట్టకుండ దోమతెరలు వాడాలన్నారు. వేపాకు పొగ దోమలకు సెగ అని అన్నారు. సమాజ బాగస్వామ్యంతోనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చన్నారు. దోమలు పుట్టకూడదు,దోమలు కుట్టకూడదు అనే నినాదంతో ప్రతిఒక్కరు దోమతెరలు వాడాలన్నారు. దోమలు పెరగకుండ ఇంటి పరిసరాల్లో రోళ్లు,టైర్లు,కొబ్బరి బోండాలు,టెంకాయ చిప్పలు,ప్లాస్టిక్ వస్తువులు లేకుండా చూడాలన్నారు. అలాగే తినే ఆహారం,తాగునీరు కలుషితం కాకుండ చూసుకోవాలన్నారు. నీరు కాచి వేడిచేసి చల్లారిన తర్వాత తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వసుంధర,ఈఓఆర్‌డి మునిస్వామి,పబ్లిక్ హెల్త్ నర్స్ గంగరత్న,ఆరోగ్య పర్యవేక్షకులు రవికుమార్,లక్ష్మిదేవి, ప్రకాష్,వరలక్ష్మి,ఆరోగ ్య కార్యకర్తలు చాముండేశ్వరి, నరసమ్మ,లక్ష్మి, శంకరమ్మ,చైతన్య, వసుంధర,వాణి, రుద్రమ్మ, లలిత,పుష్పాంజలి, లావణ్య, చైతన్య,కళావతి,హైమావతి,ఎంఎల్‌హెచ్‌పిలు కరుణ,ప్రసన్న,పుష్ప,అనిల్,మౌనిక,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలి

**పత్తికొండ,జూలై 24,ప్రభాతవార్త :**



విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలని ప్రధానో పాధ్యాయురాలు వి మాలతీ, సీనియర్ ఉపాధ్యాయులు ఉస్మాన్ భాషాలు అన్నారు. శిక్ష సప్తహలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వివిధ రకాల క్రీడలను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2020నూతన విద్యావిధానంలో భాగంగా శిక్ష సప్తహ్ కార్యక్రమాలన్నీ పాఠశాలలో 6రోజుల పాటు వివిధ రకాల కార్యాక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగా 3వ రోజు కబడ్డీ,ఫుట్‌బాల్‌తో పాటు స్వదేశీ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు ఆగోల రాజేష్,దేవిభాయి,రజియాభానుల ఆద్వర ్యంలో నిర్వహించారు.

## ఉపాధ్యాయుల కొరతను తీర్చండి..

– డిఈవోను కలసిన కోసిగి నాయకులు..

**కోసిగి, జూలై 24, ప్రభాతవార్త :**



జిల్లాలోనే అత్యంత వెనుకబడిన మండలమైన కోసిగి మండలంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని, ఇందుకు అవసరమైనఉపాధ్యాయులు లేకపోవడంతో కోసిగి మండలంలో అక్షరాస్యత తక్కువగా నమోదైందని, కావున కోసిగి మండలంలో ఉపాధ్యాయులకొరతను తీర్చాలని కోసిగి మండల టీడీపీ నాయకులు ముత్తారెడ్డి, పలె ్లపాడు రామిరెడ్డిలు డీఈవో శ్యాముల్‌ను కోరారు.. బుధవారం కోసిగి వచ్చిన డీఈవో శ్యాముల్‌ను వారు కలసి ఉపాధ్యాయుల కొరత తీర్చాలని వినతి పత్రం అందించారు..మండలంలో చాలా పాఠశాలల్లో ఏకోపాధ్యాయులు ఉండడంతో వారు సెలవు పెడితే ఆ రోజు పాఠశాల బంద్ అయ్యే అవకాశం ఉంటుందని, దీంతో చదువులు లేకుండా పిల్లలు సతమతమవుతున్నారన్నారు.. కాగా మండలంలో ఉపాధ్యాయుల కొరత తీరాలంటేతాత్కాలికంగా కనీసం విద్యావాలంటరీలను ఏర్పాటు చేసి పిల్లలకు చదువులు చెప్పించాలన్నారు..ముఖ్యంగా మండలంలో వలసలుఎక్కువగా ఉండడంతో వారితో పాటు పిల్లలను తీసుకెళ్తున్నారని, వీరి కోసం సీజనల్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు..అంతేకాక బాలికలకు కూడా మండలంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను ఏర్పాటు చేసి పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావాలని కోరారు..ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసీ తోవి రామకృష్ణ, టీడీపీ మండల కన్వీనర్ జ్ఞానేష్, పల్లెపాడు సర్పంచ్ రాజేంద్రనాయుడు, తదితరులు పాల్గొన్నారు..


## మౌంట్‌కార్మెల్ పాఠశాలపై చర్యలకు డిమాండ్..

– డీఈవోకు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘం..

**కోసిగి, జూలై 24, ప్రభాతవార్త :**

కోసిగిలో ఉన్న కార్పొరేట్ పాఠశాల మౌంట్‌కార్మెల్ పాఠశాలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంజిల్లా నాయకులు చిన్నా, ఈరేష్‌లు డిమాండ్ చేసారు..బుధవారం కోసిగి పర్యటనకు వచ్చిన డీఈవో శ్యాముల్‌ను కలసి వారువినతి పత్రం అందించారు.. ఈ సందర్బంగా చిన్నా, ఈరేష్‌లు మాట్లాడుతూ అక్షరాస్యతలో రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతంగా కోసిగి ఉందని, ఈలాంటి చోట విద్యను బలోపేతం చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని చెప్పిన మౌంట్‌కార్మెల్ పాఠశాల యాజమాన్యం ఫీజుల రూపంలో నిరుపేదలను ముక్కుపిండి వసూలు చేస్తోందన్నారు.. ఈ విషయంలో స్థానికమండల విద్యాధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ వారు నిమ్మకుండా ఉన్నారన్నారు..ముఖ్యంగా మౌంట్‌కార్మెల్ పాఠశాల యాజమాన్యం ఇస్తున్న ముడుపులకు అలవాటు పడిన విద్యాధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు..ఈపాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో చదువులు చెప్పిస్తుండడంతో చదువులు కూడా సరిగా రావడం లేదన్నారు.. ఇప్పటికైనడీఈవో స్పందించాలని మౌంట్‌కార్మెల్ పాఠశాలపై, విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అంజి, నరసింహులు, ఆనంద్ రాజు, తదితరులు పాల్గొనా న్నరు..

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు రీడ్జి స్కూల్ విద్యార్థులు



**కర్నూలు హాస్పిటల్, జూలై 24, ప్రభాతవార్తః**

కర్నూలు నగరంలోని డిఎస్సీ అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన కర్నూలు జిల్లా యోగ సంఘం ఆధ్వర ్యంలో ఈనెల 20న ఆదివారం జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చూపిన రిడ్జి పాఠశాల విద్యార్థులు, ఎంపికైన విద్యార్థులు సబ్ జూనియర్ బాలికల విభాగంలో దీపిక, శ్రీలోహిత్, సూర్య, శ్రీమాన్, వాల్మీకి, పార్థసారథి, చరితార్థచౌదరిలు ఎంపికయ్యారు. ఈఎంపిక పట్ల పాఠశాలలో జరిగిన అభినందన సభలో సిఈఓ జి గోపినాద్ విద్యార్థులను అభినందించి మానవ జీవితంలో యోగా చాల ముఖ్యమని ఆయన తెలిపారు. అదేవిధంగా మా పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు యోగాలో చక్కటి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాల అశించదగ్గ విషయమని ఆయన తెలిపారు. వీరు సెప్టెంబరులో జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో చక్కటి ప్రతిభను కనపరిచిజాతియస్థాయికి ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల డీన్ పికె రాజేంద్రన్ మాట్లాడుతూ మా విద్యార్థులు చక్కటి ప్రతిభను చూపించినందుకు మేం గర్విస్తున్నామన్నారు. వీరికి తర్ఫీదు ఇచ్చిన యోగా కోచ్ రమణమూర్తిని ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుల బృందం పాల్గొంది.

## అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు

**గోనెగండ్ల జూలై 24 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన గోనెగండ్లలో అంటువ్యాధులు సోకకుండా ఉండేందుకు గాను గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు మేజర్ పంచాయతీ సర్పంచ్ హైమావతి,పంచాయతీ కార్యదర్శి సతీష్,శానిటరీ ఇన్స్‌పెక్టర్ మలాంగ్ తెలిపారు.గ్రామంలోని పలు వీదులలో పంచాయతీ సిబ్బంది పారిశుద్య పనులు చేపడుతున్నారు.అంటువ్యాధులు ప్రభలకుండా ఉండేందుకు గాను ముందుజాగ్రత్త చర్యలో బాగంగా మురికి కాలువలను శుభ్రం చేయడం,అందులోని చెత్తును గ్రామ శివార్లకు తరలించడం, బ్లీచింగ్ పౌడర్ వీదుల్లో,మురికి కాలుల్లో చల్లడం దోమలు పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలో తాగునీటి క్లోరినేషన్ చేసి గ్రామంలోకి వదులుతున్నట్లు వారు తెలిపారు.గ్రామంలో ఏదైన సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్ష తప్పదు.

## : పట్టణంలో పలు వాహనాల డ్రైవర్ల ను డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేపట్టిన ఎస్సై.



**ఆత్మకూరు జులై 24 ప్రభాతవార్త.**
మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్ష పడక తప్పదని ఆత్మకూరు ఎస్సై వెంకట నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై వాహనాలు నడిపే డ్రైవర్లను డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేపట్టారు. సందర్భంగా ఎస్సై వెంకట్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిల్ రాజ్ సింగ్ రాణా ఆత్మకూరు సబ్ డివిజన్ అధికారి శ్రీనివాసరావు అర్బన్ సీఐ లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు పలు వాహనాలు తనిఖీ చేయడం జరిగిందని వివరించారు. ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకే ప్రమాదం అని అన్నారు. ప్రతి వాహనదారుడు మద్యం సేవించకుండా తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని వివరించారు. వీరి వెంట హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు యాదవ్ బాలకృష్ణ హెూంగార్డులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన తహాశీల్దార్‌కు సన్మానం



**జూపాడుబంగ్లా, జూలై 24 ప్రభాతవార్త**
జూపాడుబంగ్లా మండల తహాశీల్దార్‌గా విధులు నిర్వహించి బదిలీపై చిత్తూరు జిల్లాకు తహాశీల్దార్‌గా వెళ్లిన బాబు రాజేంద్రప్రసాదును బుధవారం ఘనంగా సన్మానించారు. రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో తహాశీల్ధార్ ఆత్మీయ వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు శాలువ కప్పి గజమాలతో సన్మానించారు. అనంతరం ఆయనకు మెంటోలతో సత్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తలు మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో బదిలీ తప్పనిసరి అని, ఎక్కడ పని చేసినా వారి సేవలు,జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహాశీల్ధార్ చంద్రశేఖర్, డిప్యూటీ తహాశీల్ధార్ నాగన్న, సినీయర్ అసిస్టెంట్ సరళ, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, సర్వేయర్ షహానా పర్వీన్, విఆర్ఓలు అల్లావుద్దీన్, చంద్ర శేఖర నాయుడు, మౌలభాష, సాయిబాబు, మనోహర్, ఏఎస్ఓ హనుమంతు, సిపిఐ నాయకులు రమేష్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పశువు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి




**పాములపాడు, జూలై 24, ప్రభాతవార్తః** పశువుల పెంపకం దారులు తమ పశువుల పునరుత్పత్తి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పాములపాడు పశువైద్యాధికారి అనిల్ అన్నారు. బుధవారం మండలంలోని లింగాల గ్రామంలో ఉచిత గర్భకోశ వా ్యధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 25 పశువులకు గర్భం ధృవీకరణ పరీక్షలు, ఇంజక్షన్లు చేయడం జరిగిందన్నారు. శాస్త్రీయ పునరుత్పత్తి ఆరోగ్య నిర్వహణ పద్దతులను అనుసరించడం ద్వారా ఏడాదికి ఒక దూడ ఉండేలా చూసుకోవచ్చని పేర్కొన్నారు. అంతేకాకుండా నట్టల నివారణ ముఖ్యమని చెప్పారు. ఈకార్యక్రమంలో వేంపెంట పశువైద్యాధికారి భాస్కర్, కరివేణ పశువైద్యాధికారి అరుణ, పశుసంవర్థకశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారా డిప్లొమో కోర్సులకు ధరఖాస్తులు ఆహ్వానం

**నంద్యాల విద్య, జూలై 24, ప్రభాతవార్తః**
రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఈవిద్యాసంవత ్సరానికి పారా మెడికల్ డిప్లొమో కోర్సులకు మెడికల్ బోర్డు నోటిఫికేషన్ జారీచేసింది. రెండేళ్ళ కాలవ్యవధి గల ఈ డిప్లొమో కోర్సులకు ధరఖాస్తులు దాఖలు చేయడానికి ఆగష్టు 6వ తేది చివరితేదిగా నిర్ణయించారు. రాష్ట్రంలో 9 మెడికల్ కళాశాలల్లో ఈ పారామెడికల్ డిప్లొమో కోర్సులను ఏర్పాటు చేశారు. మొత్తం 16 కోర్సులున్నాయి. అందులో 1002 సీట్లు ఉన్నాయి. అనంతపూర్ మెడికల్ కళాశాలల్లో 72 సీట్లు, తిరుపతి ఎస్వీమెడికల్ కళాశాలలో 60 సీట్లు, కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో 101 సీట్లు, గుంటూరు మెడికల్ కళాశాలల్లో 115, కడప మెడికల్ కళాశాలల్లో 120, విజయవాడ సిద్దార్థలో 70 సీట్లు, కర్నూలు మెడికల్ కళాశాలలో 121 సీట్లు, విశాఖపట ్నం మెడికల్ కళాశాలలో 141 సీట్లు, శ్రీకాకుళం మెడికల్ కళాశాలలో 205 సీట్లు ఉన్నాయి. స్థానిక స్థానికేతర అభ్యర్థులకు 85 ఇస్టు 15 నిష్పత్తితో సీట్లను కేటాయిస్తారు. ఇంటర్మీడియట్‌లో బైపీసీ పూర్తిచేసిన అభ్యర్థులు డిప్లొమో కోర్సులకు అర్హులు ఎటువంటి ప్రవేశపరీక్ష లేదు. కేవలం మెరిట్ ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తారు. ఎస్సీ 15, ఎస్టీ 6, బీసీకి 29 శాతం సీట్లు కేటాయిస్తారు. అడ్మిషన్ సమయంలో కూడ ట్యూషన్ ఫీజు ఏడాదికి రూ.6 వేలు చెల్లించాలి. అప్లికేషన్‌లతో పాటు ఎస్ఎస్‌సి మార్కుల జాబితా, అధార్‌కార్డు, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, 6 నుంచి ఇంటర్ వరకు స్టడి సర్టిఫికెట్‌లు, అభ్యర్థుల కుల ధృవీకరణ పత్రంతో జతచేసి పంపాలి. ఈఅవకాశాన్ని ఇంటర్ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.


## మానిటరింగ్‌ను కఠినతరం చేసిన పాఠశాల విద్యాశాఖ

**- జిల్లా నోడల్ అధికారుల నియామకం**

**నంద్యాల విద్య, జూలై 24, ప్రభాతవార్తః** ఎన్డియే ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యాశాఖ ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అన్ని పాఠశాలలు మానిటరింగ్ వ్యవస్థను పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచేందుకు జిల్లాకు ఒక నోడల్ అధికారులను నియమిస్తు పాఠశాల విద్యాశాఖ కమిషనరు విజయరామరాజు ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో భాగంగా నంద్యాల, కర్నూలు జిల్లాకు రాష్ట్ర రెసిడేన్షియల్ పాఠశాలల డైరెక్టరు ఆర్ నరసింహారావును నియమించారు. వీరు ప్రతి పాఠశాలలో తనిఖీచేసిన అధికారులపై మానిటరింగ్ నిర్వహిస్తారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి విద్యా ప్రణాళికకు సంబంధించి అమలు తీరును మధ్యాహ్నభోజన పథకం విద్యార్థులకు నాణ్యంగా అందిం చేందుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షిస్తారు. ఎప్పటికప్పుడు ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి ప్రతే ్యక చర్యలు చేపట్టనున్నారు. ఎంఈఓలు విజిట్‌కు, ఇన్‌స్పెక్షన్‌కు వెళ్లె ముందు యాప్‌లో అన్ని అంశాలు నమోదు చేయాలని. విద్యార్థుల అటెండెన్స్‌లో ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు ఉదాసీనంగా ఉండకుండా 10 గంటలలోపు వారి అటెండెన్స్ పూర్తిచేయాలని అదేశించారు.

## 0-5 సంవత్సరాల చిన్నారులకు అదారు సేవలు

**కోవెలకుంట్ల, జూలై 24,ప్రభాతవార్త**



కోవెలకుంట్ల మండల పరిసరా ప్రాంతాల్లో అలాగే పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఈనెల 27వ రకు 0-5సంవత్స రాలలోపు చిన్నారులకు కొత్తగా అదారు శిబిరము ఏర్పాట్లు చేశారు అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలోని సుంకులమ్మ గుడి వద్ద ఉన్న అంగన్‌వాడీ కేంద్రములో మీ సేవ బాస్కరుచిన్నారులకు అదారుకార్డుల కోసం స్వచ్ఛందముగా సేవలు చేశారు.

## సీనియర్ న్యాయవాది నాగరాజు సేవలు మరువలేనివి

**- సీనియర్ న్యాయవాది మృతికి ఘన నివాళులు...**

**- కుటుంబానికి సానుభూతిని ప్రకటించిన ఆదోని బార్ అసోసియేషన్ నాయకులు**

**ఆదోనిలీగల్, జూలై24, ప్రభాతవార్త;** ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది టి.నాగరాజు(60) అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం ఆదోని కోర్టు ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ నాయకులు పలువురు సంతాపం తెలియజేశారు. పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న ఇంటి వద్దకు పలువురు సీనియర్ అండ్ జూనియర్ న్యాయవాదులు చేరుకుని భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది నాగరాజు మృతి బాధాకరమన్నారు. ఆయన ఎన్నో కేసులను వాదించి బాధితులకు న్యాయం చేయడం జరిగిందన్నారు. ఆయన అకాల మరణం తీరనిలోటని వాపోయారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో ఒక కుమారుడు న్యాయవృత్తిలో ఉన్నారు. అంత్యక్రియల్లో ఆదోని బార్ అసోసియేషన్ నాయకులు జి.సురేంద్రకుమార్, బషీర్, రవిస్వామి, అర్జున్, వేణుగోపాల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి..!

**హొళగుంద,జూలై 24,ప్రభాతవార్త :**



విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని వందవాగిలి మాజీ సింగల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున అన్నారు. బుధవారం మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా వారోత్స వాల్లో భాగంగా శిక్ష సప్తహ కార్యక్రమంలో భాగంగా క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హొళగుంద మండల సొసైటీ ఎక్స్‌చైర్మన్ మల్లికార్జున,టిడిపి నాయకులు అబ్దుల్లా,గర్జప్ప,పాఠశాల హెచ్ఎం శేషాద్రి, ఉపాధ్యాయులు కలాంభాష,ఈరన్న,జంబునాథ,సువిత్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపి క్రీడల్లో రాణించాలన్నారు.

## శిక్షా సప్తాహ్‌తో పాఠశాలల్లో.. పండుగ వాతావరణం

**-మరుగున పడిన ప్రాంతీయ ఆటలతో పిల్లల్లో మానసిక వికాసిత..**



**జంపాపురం(కోసిగి), జూలై 24, ప్రభాతవార్త :** జాతీయ విద్యా విధానం(2020) సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పాఠశాలల్లో నిర్వహిస్తున్న వారం రోజుల శిక్షా సప్తాహ్ కార్యక్రమంతో రెండు రోజులుగా పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకుంది.. ఇందులో భాగంగా మండల పరిధిలోని జంపాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు పలు పాఠశాలల్లో నిర్వహించిన బోధనాభ్యసన సామాగ్రి(టిఎల్ఎం)ప్రదర్శనలు, పునాది అభ్యసన సంఖ్యాశాస్త్రం, నైపుణ్యాల అభివృద్ధి దినోత్స వాలు విద్యార్థుల్లో సృజనాత్మక శక్తికి పదును పెట్టాయి..ఈ సందర్భంగా మరుగున పడిన ఆటలను పిల్లలతో ఆడించారు..ముఖ్యంగా విద్యార్థుల్లో క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా శారీరక సౌష్టవం ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా ప్రాతీయ ఆటలను ఆడించారు..ఈ నేపథ్యంలో ప్రాంతీయ ఆటలైన తొక్కుడుబిల్ల, కర్రబిల్ల, ఏడురాళ్లు, లగోరి ఆట, కచ్చకాయలు, చెమ్మచెక్కలాట, ముక్కుగిల్లుట, కో-కో, పులిమేక ఆట, కాలిచెండు ఆట,అష్టా-చెమ్మ, గోళీలు, బొంగరాలు, దుముకుడు, వంగోటి ఎగిరే ఆటలు మొదలైనవి విద్యార్థులతో ఆడించారు.. ఈ ఆటలను ఆడడంద్వారా విద్యార్థులలో శారీరకంగా ధృఢత్వం ఏర్పడి శారీరక సౌష్టవంగా తయారు కావడం, మానసికంగా కూడా విద్యార్థులు దృఢంగాతయారు అవుతారనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ శిక్షా సప్తాహ్ కార్యక్రమం ద్వారా విద్యార్థులను ఎంతోజరుగుతుందని జెడ్‌పి పాఠశాల హెచ్ఎం.బందేనవాజ్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సహకరించిఉపాధ్యాయులు కూడా చాలా సహాయంగా నిలిచినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు..వారం రోజుల ఈ కార్యక్రమంలోవిద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు భాగస్వామ్యం కావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఫిజికల్‌డైరెక్టర్ రామచంద్ర, అరుణ, మహబూబ్‌బాష, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు..

## సిపిఐ జిల్లా జనరల్ బాడీ సమావేశానికి తరలివెళ్లిన నాయకులు

**హొళగుంద,జూలై 24,ప్రభాతవార్త :** కర్నూలులో జరిగే సిపిఐ జిల్లా జనరల్ బాడీ సమావేశానికి హొళగుంద మండల సిపిఐ,ఏఐఎస్ఎఫ్ మండల,జిల్లా నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగలు మాట్లాడుతూ హొళగుంద మండలంలో నెలకొన్న సమస్యలు,వేదావతి నది ప్రాజెక్టు పనులను ప్రారంభించి రైతులకు సాగు,తాగునీరు అందించాలన్నారు. హొళగుంద-ధణాపురం రోడ్డు పనులను పున:ప్రారంభించాలని, నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు పూర్తి అద్వాన్నంగా మారిందని వారన్నారు. ఈ సమస్యలు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు కృష్ణ,ఏఐఎస్ఎఫ్ నాయకులు మంజు,రాజు,సిపిఐ నాయకులు పెయింటర్ నూర్ భాషా, యూసుఫ్, ఎంకన్న,సలాం,సబ్ జమీల్,సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం యం.పి.డి.ఓ.కు ఘన నివాళీలు




**నందికొట్కూరు,జూలై 24,ప్రభాతవార్త:** నరసాపురం మండల అభివృద్ధి అధికారి వెంకటరమణరావు మృతిపట్ల నందికొట్కూరు మండల పరిషత్ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళీలు అర్పించారు. బుధవారం స్తానిక కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. యం.పి.డి.ఓ. మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ.నరేష్‌కృష్ణ, ఈఓఆర్డీ సంజన్న, ఏ.ఓ. నాగేంద్రప్రసాద్, పంచాయితీ కార్యదర్శిలు రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కు గురైన విద్యార్థికి ఆర్థిక సహాయం

**ఆదోని,జూలై 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని



ఇస్వి గ్రామానికి చెందిన హరిజన హుస్సేన్ అనే బాలుడు విద్యుత్ షాక్‌కు గురై కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థికి విద్యుత్ అధికారులు తలా ఒక చేయి వేసి రూ.60వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించి విద్యార్థి తల్లిదండ్రులకు బుధవారం అందించారు. విద్యుత్ ఎస్‌సి ఉమాపతి,ఈఈ రాజేష్,ఏడి పురుషోత్తం,రూరల్ ఏఈ చెన్నయ్యలు విద్యార్థిని పరామర్శించి నగదును అందచేశారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి

**హొళగుంద,జూలై 24,ప్రభాతవార్త :** మండల



పరిధిలోని పెద్దహ్యాట గ్రామానికి చెందిన విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరారు. బుధవారం డిప్యూటీ తహాశీల్దార్ నిజాముద్దీన్‌కు వినతిపత్రం అందచేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు మాట్లాడుతూ పెద్దహ్యాట నుండి హొళగుంద పాఠశాల,కళాశాలకు విద్యాభ్యాసం కొరకు సుమారు 50మందికిపైగా విద్యార్థులు కాలినడకన రాను,పోను మొత్తం 16కి.మీలు నడిచి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో విద్యార్థులు స్థానిక పాఠశాలలో 5వ తరగతి వరకే చదువు చాలిస్తున్నారన్నారు. పై తరగతులకు హొళగుందకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థినీల తల్లిదండ్రులు అమ్మాయిలను పొలం పనులకు తీసుకెళ్తున్నారన్నారు. దీంతో విద్యార్థినీలు చదువుకు దూరం అవుతున్నారన్నారు.జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని బస్సు సౌకర్యం కల్పించి గ్రామీణ విద్యార్థుల ఉన్నత చదువుకు సహకరించాలని గ్రామస్తులు,తల్లిదండ్రులు కోరుతున్నారు. మాదాసి కురువ సంఘం ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి మల్లయ్య,మాలమహానాడు జిల్లా కార్యదర్శి వీరభద్ర,బిజెపి మండల కన్వినర్ ప్రసాద్,టిడిపి మాజీ కన్వినర్ వీరన్నగౌడ్,సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు,మాదాసి కురువ సంఘం మండల అధ్యక్షులు పంపాపతి,చిన్నహ్యాట క్రిష్ణ,గర్జప్ప,బిజెపి నాయకులు బసవ,బెనకప్పా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత సిటీ స్కానింగ్,ఎంఆర్ఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**ఆదోని,జూలై 24,ప్రభాతవార్త :** రెండవ



ముంబాయిగా ప్రసిద్ధిగాంచిన ఆదోని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత సిటీ స్కానింగ్,ఎంఆర్ఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న,కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్,తిప్పన్న,పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశులు, వీరేష్,కృష్ణమూర్తి,వీరారెడ్డి,శ్రీనివాసులులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సిపిఎం పార్టీ ఆద్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జిజిహెచ్ హాస్పిటల్ నందు అన్ని రకాల జబ్బులకు వైద్యులను నియమించి మెరుగైన వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. పెరిగిన పడకల సంఖ్యకు అనుగుణంగా స్టాఫ్‌నర్స్,వైద్య సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని వారు కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు మెరుగైన వైద్య పరికరాలు లేకపోవడంతో వైద్యులు రోగులను కర్నూలుకు రెఫర్ చేస్తున్నారన్నారు. దీంతో పేదప్రజలు 100కి.మీ దూరంలో ఉన్న కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రాలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆసుపత్రి నందు కనీసం సరైన వీల్‌చైర్స్ లేక రోగులు వైద్యం కొరకు పైఫ్లోర్‌కు వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారన్నారు. కావున హాస్పిటల్ నందు తగిన సంఖ్యలో వీల్‌చైర్స్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. పై సమస్యలు వన్ని కలెక్టర్ స్పందిస్తూ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు.

## ఆరోగ్య పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన



**ఆదోని,జూలై 24,ప్రభాతవార్త**
మానసిక వికాసం,ఆరోగ్య పరిరక్షణపై ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాలలో బుధవారం ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మురళీమోహన్ తెలిపారు. కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ సౌమ్యశ్రీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది మోహన్‌రెడ్డి,ఈరమ్మ,ఉమాదేవి, సంతోషి,జోనాథన్,విక్లిప్,విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తాం..

**- పత్తికొండ ఏడిఎ మోహన్ విజయ్‌కుమార్**

**దేవనకొండ,జూలై 24,ప్రభాతవార్త :** మండలంలో



ఎవరైనా ఫర్టిలైజర్ దుకాణదారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే వారి లైసెన్స్ రద్దు చేస్తామని పత్తికొండ ఏడిఎ మోహన్ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం దేవనకొండ గ్రామం నందు ఎరువులు,విత్తన దుకాణాలను ఏడిఎ మోహన్ విజయ్‌కుమార్ తనిఖీ చేశారు. సత్యసాయి ఏజెన్సీస్ ఎరువుల షాపుల నందు రికార్డ్స్‌ను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు ఎమ్మార్పీ ధర కన్నా అధిక ధరలకు విక్రయిస్తే దుకాణ లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రతి రైతు ఎరువులు, పురుగు మందులు కొన్న తర్వాత బిల్లు తప్పక తీసుకోవాలని సూచించారు. పత్తిపంట నందు ఎక్కువ రసం పీల్చే పురుగులు,తెల్లదోమ,పచ్చదోమ ఉదృతి ఉన్నదని కావున అసిటామీ ప్రైడ్ 2ఎంఎల్ మరియు వేపనూనె 5ఎంఎల్ లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలన్నారు. పత్తి పంటలో పూతపిందెలు రాలుతుంటే ఎకరానికి 250గ్రాముల బోరాన్ స్ప్రే చేసుకోవాలని తెలిపారు. మండలంలో కౌలుకు సాగు చేసుకునే రైతులు సిసిఆర్‌సి కార్డుల కొరకు ఆ గ్రామ సచివాలయ విఆర్ఓ దగ్గర కానీ లేదా రైతు సేవ కేంద్రం నందు సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు,ఏఈఓలు జయరాం,రంగన్న పాల్గొన్నారు.

## సెబ్ దాడుల్లో పట్టుబడిన వాహనాలు వేలం..

**-వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.2.62 లక్షలు ఆదాయం..**

**కోసిగి, జూలై 24, ప్రభాతవార్త :** అక్రమ మద్యం



రవాణాలో పట్టుబడిన వివిధ ద్విచక్ర వాహనాలతో పాటు ఒక కారును జిల్లా ఎన్‌ఫోర్స్ మెంట్ సూపరింటెండెంట్‌రవికుమార్ నేతృత్వంలో బుధవారం సెబ్ అధికారులు వేలంను నిర్వహిం చారు.. కోసిగిలోని సెబ్ కార్యాలయం ఆవరణం లోసెబ్ సిఐ మహబూబ్ బాష, ఎస్ఐ రమేష్‌బాబుల ఆధ్వర్యంలో అక్రమ మద్యం రవాణాలో పట్టుకున్న వాహనాలలో 12 ద్విచక్రవాహనాలు, ఒక కారును వేలం వేయడం జరిగింది.. కాగా 12 వాహనాలలో 10 ద్విచక్ర వాహనాలకు మాత్రమే వేలంజరగగా ఇంకా రెండు వాహనాలుకు వేలం జరగలేదు..ఈ సందర్భంగా వేలం పాటల్లో పలువురు పాల్గొని వేలం పాటలు పాడారు.. ఈ వేలం పాటల్లో 10 ద్విచక్ర వాహనాలు మాత్రమే వేలం పాటల్లో పాడారు.. మిగతావి అలాగే ఉంచడం జరిగింది.. ఈ పది వాహనాలకు సంబందించి రవాణా శాఖతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన రూ.1,17,900లకు గానూవేలం పాటలో రూ.2,62,786లు ఆదాయం వచ్చిందని అంటే ప్రభుత్వంకు సంబందించి 223 శాతం ఆదాయం ప్రభుత్వానికివచ్చినట్లు అధికారులు తెలిపారు..ఈ కార్యక్రమంలో సెబ్ కానిస్టేబుల్ నాగరాజు, మధుసూదన్, సెబ్ సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు..

## అక్రమంగా ఎరువులు పురుగు మందులు అమ్మితే లైసెన్స్‌లు రద్దు

**వెలుగోడు,జూలై 24,ప్రభాతవార్త:** అక్రమంగా ఎరువులు, పురుగు మందులు అమ్మితే లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందని ఏడిఏ ఆంజనేయ హెచ్చరించారు. బుధవారం మండలంలోని విత్తన, పురుగు మందులు మరియు ఎరువుల అధికృత డీలర్లకు ఏడిఏ ఆంజనేయ, ఏఓ పవన్‌కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ప్రతి నెల 5వ తేదీలోగా స్టాక్ రిపోర్ట్ ఏఓ కార్యాలయానికి చేరాలని, బయో ఉత్పత్తులకు సంభధించి జి2,జి3, ఉంటేనే అమ్మకాలు జరపాలని, ప్రభుత్వం అనుమతించిన కంపెనీల ఉత్పత్తులను మాత్రే అమ్మాని వారు సూచించారు.

## ఎన్‌సీసీ ద్వార క్రమశిక్ష ఐక్యత అలవడుతుంది

**గోనెగండ్ల జూలై 24 ప్రభాతవార్త**
ఎన్‌సీసీ ద్వార విద్యార్థులకు క్రమ శిక్షణ,ఐక్యత అలవడుతుందని ఎన్‌సీసీ9 ఆంధ్రగర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జోబిఫిలిప్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని మోడల్ స్కూల్ నందు 8 మరియు 9వ తరగతి విద్యార్థినిలకు ఎన్‌సీసీ ఏ సర్టిఫికేట్‌లను ప్రధానం చేయడం జరిగింది.ఈకార్యక్రమానికి ఎన్‌సీసీ9 ఆంధ్రగర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జోబిఫిలిప్ ముఖ్యఅతిథి గా హజరయ్యారు.విద్యార్థులకు పర్టిఫికేట్‌లను ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన క్రమశిక్షణ,ఐక్యమత్యం గురించి వివరించారు.ఎన్‌సీసీ నుంచి దేశం కోసం సేవ చేసిన వారి గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మోడల్ సూ ్కల్ పాఠశాల ప్రిన్సిపల్ షహనా పర్విన్,ఉపాధ్యాయురాలు పద్మావతి,సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి బాలు నాయక్ సేవలు ఆదర్శం.

**: వర్షాకాలంలో మంచినీటి డ్రైనేజీ కాలువలు పారిశుధ్య పనులపై దృష్టి**

**: వడ్ల రామాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా దిద్దడమే ఆశయం.**

**: సున్నిపెంట గ్రామపంచాయతీ ఇన్చార్జిగా ఉంటూ మరోవైపు వడ్ల రామాపురం గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న పంచాయతీ కార్యదర్శి.**

**ఆత్మకూరు జులై 24 ప్రభాతవార్త.:**



గ్రామ అభివృద్ధి తో పాటు ఉన్నత అధికారుల ఆదేశాలు పాటిస్తూ గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు అందిస్తూ నేడు ఆత్మకూరు మండలంలో ఆ గ్రామ ప్రజలకు పంచాయతీ కార్యదర్శి బాలు నాయక్ అందించిన సేవలు ఆదర్శంగా నిలిచాయని చెప్పవచ్చు. బుధవారం మండల పరిధిలోని వడ్ల రామాపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి బాలు నాయక్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ముందుకెళ్తున్నామని గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించే విధంగా అధికారం యంత్రాంగం పనిచేస్తుందన్నారు. డ్రైనేజీ కాలువలు పారిశుద్ధ్య పనులు మంచినీటి సమస్య పైపులైన్లు గ్రామాన్ని శుభ్రంగా ఉంచి నేటి సమాజంలో ఆత్మకూరు మండలంలోని ఈ గ్రామ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే తమ ఆశయమని అన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శ్రీశైలం నియోజకవర్గం లోని సున్నిపెంట గ్రామపంచాయతీ ఇన్చార్జిగా విధులు నిర్వర్తిస్తూ అధికారుల ఆదేశాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు పంచాయతీ కార్యదర్శి సేవలు మరువలేనివని వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే ఉన్నత అధికారులతో చర్చించి గ్రామంలో నెలకొన్న సమస్యలపై వెంటనే సమస్య పరిష్కారం మార్గం చూపించే విధంగా కృషి చేస్తామన్నారు. వడ్ల రామాపురం గ్రామంలో గ్రామ ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నాడు అధికారుల చేతులు కట్టివేయడం వల్లనే.. నేటి రోడ్లకు ఈ దుస్థితి

## - అసెంబ్లీలో రోడ్డు భవనాల శాఖమంత్రి బిసి

**నంద్యాల,జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి**

నాటి వైసిపి ప్రభుత్వం అసమర్థత వల్లనే బ్యాంకులు ఇచ్చే రుణం కూడా రెనివల్ చేయ్యలేదని చేసిన పనులన్నీ వారి బందువులు చేయ్యడము వల్లనే విజిలెన్సు డిఈఈ ఈఈ స్థాయి అదికారులను చేతులు కట్టి వేసి దోచుకున్నారని రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో మూడవ రోజు కొనసాగుతుండగా రోడ్డు భవనాలు, కృష్ణపట్నంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాదానము ఇస్తు గత వైసిపి ప్రభుత్వం చేసిన నిర్వాహకము వల్లనే నేడు రోడ్డు ఈ దుస్తితిలో ఉన్నాయని చెప్పారు.రొడ్ల మరమ్మత్తులకు రూ 300కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశామన్నారు.రెనివల్‌లకు 1471కోట్ల కేటాయిస్తే 950కోట్లు మాత్రమే ఖర్చు చేశారు అన్నారు.క్యాపటల్ 3840కోట్ల కేటాయించగా 30శాతము మాత్రమే పనులు చేశారు.అదే విదముగా న్యాడెవలప్‌మెంటు బ్యాంకు నుండి 31400 కోట్లు అప్పుతీసుకుని 1244కిలో మీటర్లు పనులు చేయాల్సి ఉండగా కేవలము 199 కోట్లు బిల్లు మాత్రమే చెల్లించారని చెప్పారు. ఇంకా 230కోట్లు పెండింగులో ఉన్నాయని చెప్పారు. మే 2022 230కోట్లు నిదులు విడుదల చేశారు కాని వారి స్వార్థము కోసం కేవలము 92 కోట్లు ఖర్చు చేసి వారికి తిరిగి రియబర్సు కూడా చెల్లించ లేక మనకు రావల్సిన రూ 1500కోట్లు కూడా రాలేదని చెప్పారు.బ్యాంకులకు జవాబు కూడా ఇవ్వనందుకే వారుప సమావేషాలకు రావడము మాని వేశారని చెప్పారు. దీనితో ఎక్కడిరోడ్లు అక్కడి ఇలా గుంతల మయం అయ్యాయని చెప్పారు. కేంద్రము 480కోట్లు ఇస్తే 280కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. సిఆర్ఐయఫ్ 2296కోట్లు 1750కిలో విస్తరణ చేయాలని అందులో కూడా 850కోట్లు కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లించాల్సింది .ఇక ్కడ కూడా రూ 1500కోట్లు నిలిబడి పోయాయి. గతంలో ప్రభుత్వం చేసిన నిర్వహకము వల్ల రహదారులు లేక పోవడముతో కొత్తగా పరిశ్రమలు రాలేదు. అలాగే టూరిజం కూడా పూర్తిగా దెబ్బతిన్నది. గతంలో ఇతర రాష్ట్రాలు మన రోడ్డు గురించి చాలా గొప్పగా చెపుకునే వారు కాని నాటి వైసిపి ప్రభుత్వ చేత కాని ముఖ్యమంత్రి వల్ల మనము అంటే ఇతరులు అస్యహించునే స్థాయి దిగజార్చారని అన్నారు. గతంలో రోడ్డు భవనాల శాఖ అంటే ఎంతో గర్వపడేవారము వైసిపి పుణ్యమాఅంటు తలదించుకునే స్థాయికి వచ్చామన్నారు. మైనింగ్ శాఖ పరిస్థితి మరీ దిగజారింది.వారు చేసిన అవినీతి పనుల వల్లనే జియస్‌స్టి కూడా రావడము లేదని చెప్పారు. కోట్లు రూపాయల బిల్లులు ఇ ంరా చెల్లించక పోవడముతో కాంట్రాక్టర్లు మా అఫీసు చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. చివరకు చేసిన పనులను అదికారులు చూడటానికి కూడా అవకాశము ఇవ్వకుండా దౌర్జన్యం చేశారని చెప్పారు.విజిలెన్సు అనే శాఖకు కూడా వారి దరికి చేరకుండా చేశారని చెప్పారు.ఎందు కంటే వారు చేసిందంతా అవినీతి పనులు కాబట్టే ఎవరిని తనికీ



చేయడానికి అనుమతించలేదన్నారు.రోడ్డు పనులు డిఈ, ఈఈ స్థాయి అదికారులు పర్యవేక్షించాలి. కాని వారిని అ పనుల కనుచూపు మేరులో కనిపించకుండా దౌర జ్యం చేశారన్నారు. మేము మరమ్మత్తులు చేస్తాం ప్రతిపాదనలు తయారు చేయండి అపని అదికారులకు చెబితే చాలా చోట్ల రోడ్లే లేవు లేని రోడ్లకు అంచానాలు ఎలా తయారు చేయాలని అదికారులు చెబుతున్నారని అందుకు అన్నింటిపై విచారణ చేస్తున్నాము బిల్లు చెల్లించకుండ రోడ్డు వేయకుండా నిదులు బొక్కిన వారు ఎంతటి వారైన వదిలే ప్రసక్తి లేదని మంత్రి అసెంబ్లీఓ చెప్పారు.

# సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలి : జిల్లా కలెక్టర్

**ఆదోని,జూలై 24,ప్రభాతవార్త**

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని నాగలాపురం గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు సచివాలయం ద్వారా అందుతున్న సేవలను గురించి కలెక్టర్ సిబ్బందిని ఆరాతీశారు. అలాగే సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్ ద్వారా వైద్య సేవలు అందుతున్న తీరు గురించి కూడా కలెక్టర్ సిబ్బందిని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సచివాలయ పరిధిలో ఎంతమంది గర్భిణులు ఉన్నారు..వారికి అవసరమైన రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారా..తదితర అంశాలకు సంబంధించిన సర్వే నిర్వహిస్తున్నారా.. అని కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎల్ఎల్‌సి నీటి విడుదల గురించి రైతులకు చెప్పారా లేదా అని అగ్రికల్చర్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. కుల ధృవీకరణ పత్రాల కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు వాటిని జారీ చేశారా అని సిబ్బందిని ప్రశ్నించారు. గ్రీవెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి అర్జీలు పరిష్కరించిన తర్వాత తప్పనిసరిగా రిజిస్టర్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. డిజిటల్ అసిస్టెంట్ వద్ద ఉన్న క్యాష్ రెమిటెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి బ్యాంకులో ఎప్పటికప్పుడు నగదు జమ చేస్తున్నారా..లేదా అని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందచేయాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

**మెనూ ప్రకారం విద్యార్థులకు మద్యాహ్న భోజనాన్ని అందచేయాలి :** నాగలాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మద్యాహ్న భోజన పథకం అమలును జిల్లా కలెక్టర్



రంజిత్ భాషా పరిశీలించారు. గ్రామంలో శానిటేషన్,తాగునీరు సరఫరా గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మద్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మద్యాహ్న భోజనం కోసం వండిన పదార్థాలను పరిశీలించారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం మద్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మద్యాహ్న భోజనం చేశారు. అన్నం చాలా మెత్తగా ఉడికించారని విద్యార్థులకు మంచిగా నాణ్యతతో కూడిన భోజనాన్ని అందచేయాలని పాఠశాల హెచ్ఎంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ,తహశీల్దార్ హసీనా సుల్తానా,ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు,డిఈఓ సామ్యూల్,డిపిఓ నాగరాజు నాయుడు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయ విభాగాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, జూలై 24, ప్రభాతవార్తః**

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా బుధవారం పోలీస్ జిల్లా కేంద్రంలోని వివిధ పోలీస్ విభాగాలను సందర్శించి పరిశీలించారు. ముందుగా ఆర్మీ, రిజర్వుడ్, డీసీఆర్బీ, స్పెషల్ బ్రాంచి, పాస్‌పోర్టు విభాగ సమావేశ మందిరాన్ని, జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలు, మోటర్ వెహికల్ విభాగం, కమ్యూనికేషన్, ఐటికోర్ సైబర్ వంటి విభాగాలను సందర్శించి పరికరాలను రికార్డులను పరిశీలించారు. అయా విభాగాల పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది సిబ్బంది ఏ తరహాలో విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయాల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేసి వెంటనే అమలు చేయాలని అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో ఎస్పీ డిఎస్పీ సంతోష్, ఎస్పీ సిసి నాగరాజు, ఎస్బీ సిఐ రవీంధ్ర, వెంకటేశ్వర్‌రావులు, రిజర్వు ఇన్‌స్పెక్టర్ మంజునాథ్, నాగభూషణం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

**- చివరిరోజు మరో మూడు నామినేషన్లు**

**- మొత్తం 15 మంది నామినేషన్ల దాఖలు**

**కర్నూలు మున్సిపల్, జూలై 24, ప్రభాతవార్తః**

నగర పాలక సంస్థ స్థాయి సంఘం కమిటీ సభ్యుల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం ముగిసింది. చివరిరోజు బుధవారం మరో ముగ్గురు తమ నామినేషన్‌పత్రాలను అదనపు కమిషనర్ రామలింగేశ్వర్‌కు సమర్పించారు. మొత్తం 15 మంది నామినేషన్లు వేశారు. గురువారం పరిశీలన ప్రక్రియ జరగనుంది. కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, సెక్రెటరీ నాగరాజు, క్లర్క్ జిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ దాఖలుచేసిన కార్పొరేటర్లు ఎం విక్రంసింహారెడ్డి 40వ వార్డు, ఏ క్రాంతికుమార్ 12వ వార్డు, సిహెచ్ సాంబశివరావు 39వ వార్డు, ఎస్ శివమ్మ 15వ వార్డు, పి జుబేర్ అహ్మద్ 7వ వార్డు, షేక్ యూనుస్ బాష 10వ వార్డు, కటారి పల్లవి 23వ వార్డు, జక్కుల రమణమ్మ 24వ వార్డు, కె మునెమ్మ 43వ వార్డు, మిద్దె చిట్టెమ్మ 31వ వార్డు, షేక్ షాజహాన్ పర్వీన్ 3వ వార్డు, షేక్ అహ్మద్ 50వ వార్డు, పింజరి షాషావలి 1వ వార్డు, షేక్ నిలోఫర్ 6వ వార్డు, ఎం విజయకుమారి 16వ వార్డు నామినేషన్లు దాఖలు చేసినవారిలో ఉన్నారు.

## రైతు ఆత్మహత్య

**క్రిష్ణగిరి,జూలై24,ప్రభాతవార్త**



మండల పరిదిలోని పోతుగల్లు గ్రామానికి చెందిన రైతు చక్రవర్తి ఆచారి(26) మంగళవారం రాత్రి 9గంటల సమయాన తన ఇంట్లో మెడకు ఉరిపోసుకుని ఆత్మహత్యకు పాల్పడి మరణించి నాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడి తండ్రి వెంకటరమణ ఆచారి మృతుడి భార్య ఆరు బయట అంగడి ముందు కూర్చోని ఈ సంవత్సరం వర్షాలు సక్రమంగా పడలేదని అరకొర వానలతో పంటలు రావని మనకు అప్పులు తీరే మార్గం కనిపించటం లేదని మాట్లాడుకున్నారు.తదనంతరం ఇంటిలోపలికి వెళ్లి గడియ పెట్టుకొని ఉరివేసుకున్నా డు.భార్య,తండ్రి వెళ్లి గమనించగా ఇప్పటికే అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు.ఆసుపత్రికి హా స్పిటల్ తరలించే లోపు మరణించినాడు.తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ పెర్కొన్నారు.

## గొంతుకోసుకుని యువకుడు ఆత్మహత్యాయత్నం

**చాగలమర్రి, జూలై 24, ప్రభాతవార్త:**



చాగలమర్రి పట్టణంలోని గుంతపాలెం వీధిలో గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గుంత పాలెంకు చెందిన మహమ్మద్ రఫి అనే యువకుడు తన ఇంట్లోని బాత్‌రూమ్‌లో బ్లేడుతో గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్ప డ్డాడు. వెంటనే యువకుడిని కుటుంబీకులు స్థానిక కేరళ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేరళ వైద్యశాలకు చేరుకుని విచారణ చేపట్టారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి హక్కులను కాపాడుదాం : మంత్రి నిమ్మల రామానాయుడు

**నంద్యాల, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధిః**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, ఉపాధ్యక్షులు వైయస్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్‌రావులు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని బుధవారం శాసన సభ ప్రాంగణంలో కలిశారు. ఆంధ్రప్రదేశ్ సాగునీటి హక్కులకు ముఖ్యంగా రాయలసీమ జిల్లాలు నెల్లూరు, నాగార్జునసాగర్ ఆయకట్టుకు సంబంధించి సాగునీటి హక్కులకు విఘాతం కలిగించే విధంగా కేంద్రం తెచ్చిన గజిట్ నోటిఫికేషన్ ఎస్.వో.4375 (ఈ) తేది 6-10-2023 రద్దుకు కృషిచేయాలని జలవనరులశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈవిషయంపై తగిన కార్యచరణ చేపడతామని మంత్రి సానుకూలంగా స్పందించారు. రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణకు కీలకమైన విధానప రమైన నిర్ణయాలు, రాయలసీమ హక్కుగా ఉన్న నీటిని పొందడానికి అవసరమైన మౌలిక నిర్మాణాలకు



సంబంధించిన వినతిపత్రాన్ని బొజ్జా మంత్రికి అందజేశారు. రాయలసీమ అంశాలపై జలవనరులశాఖ మంత్రి సమగ్రంగా చర్చించడానికి సానుకూలంగా స్పందించారు. దీనికి జలవనరుల శాఖ మంత్రి రైతులతో ఒక సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేపడతామని న్యాయశాఖ మంత్రి ఫరూక్ హామి ఇచ్చారు.

## మాజీ సిఎం జగన్‌ను కలిసిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు,జూలై 24,ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఢిల్లీలో మాజీ సిఎం జగన్‌ను ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, తనయుడు చంద్రశేఖర్‌లు కలిసి ఆలూరు నియోజకవర్గ సమస్యల గురించి వివరించారు. ప్రస్తుత రాజకీయాలను జగన్ దృష్టికి తీసుకెళ్లారు.

## ఢిల్లీలో జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,జులై24,ప్రభాతవార్త**

రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలకు నిరసనగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద వైకాపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో బుధవారం వైకాపా ఎమ్మెల్యేలు,ఎంపిలు,రాజ్యసభసభ్యులు,ఎమ్మెల్సీలు,నాయకులు ధర్నాలో పాల్గొన్నారు.ఈ ధర్నాలో భాగంగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పార్టీ నాయకులతో కలిసి ఢిల్లీకి చేరుకొని ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వార్డు పర్యటనలో నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధిః**



నంద్యాల టౌన్ 6వ వార్డు ఇంచార్జీ పల్లె వెంకట సుబ్బయ్య అధ్వర్యంలో జరిగిన వార్డు పర్యటనలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని వార్డు అంతా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈసంద ర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ జగజ్జనని నగర్, ఆత్మకూరు బస్టాండ్ ఏరియా ఫాతిమా మసీదు లైన్లలో పర్యటిస్తు ప్రజలను అప్యాయంగా పలకరిస్తు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 6వ వార్డు నందు రోడ్లు, కాల్వలు,వీధి లైట్లు సరిగా లేవని ప్రజలు తెలియజేడంతో వెంటనే అధికారులకు సమస్యలను తెలియజేసి వాటిని పరిష్కరించాలని కోరారు. నంద్యాల ప్రజానీకానికి వెంచర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వెంచర్‌లో స్థలం కొనేటప్పుడు వాటిలో రోడ్లు, కాల్వలు, వాటర్ పైపులైన్లు సరిగ్గా ఉన్నాయో లేదో, ప్రభుత్వ అప్రూవల్ ఉందోలేదో తెలుసుకోవాలని సూచించారు. కొందరు భూ బకాసురులు వెంచర్లు వేసి అవిస్తాం, ఇవిస్తాం మా దగ్గర అన్ని సౌకర్యాలు ఉన్నాయని కల్లబొల్లి మాటలు చెప్పి తీర స్థలాలు కొన్న తరువాత వాటికి రోడ్లు, కాల వలు, వీధి లైట్లు వేపించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఖాళీస్థలాల్లో మురికినీరు నిల్వ ఉండడంతో అక్కడ నివసించే ప్రజానీకానికి ఇబ్బందిగా, వ్యాధులు సోకే అవకాశం ఉంది కాబ్బటి ఏవరికైతే ఖాళీస్థలాలు ఉన్నాయో వారు వెంటనే నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డు బూత్ కన్వీనర్లు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగనాథనహళ్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్‌పి

**- హత్యకు గురైన గుండమ్మ కుమారుడిని పరామర్శించిన ఎస్‌పి**



**ఆదోని రూరల్,జూలై 24,ప్రభాతవార్త**

మండల పరిధిలోని నాగనాథనహళ్లి గ్రామాన్ని జిల్లా ఎస్‌పి బిందు మాధవ్ ఐపిఎస్ బుధవారం సందర్శించారు. అలాగే పొలం తగాదాలో హత్యకు గురైన గుండమ్మ కుమారుడు కిషోర్ కుమార్‌ని ఎస్‌పి పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆత్మస్థైర్యాన్ని నింపారు. అలాగే కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ అన్నింటిని కలెక్టర్‌తో మాట్లాడి త్వరితగతిన వచ్చేటట్లు చూస్తామన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఈయన వెంట డిఎస్పీ శివనారాయణస్వామి, ట్రైనీ డిఎస్పీ ధీరజ్,స్పెషల్ బ్రాంచ్ సిఐ నాగరాజు యాదవ్,సిఐ నిరంజన్‌రెడ్డి,ఎస్ఐలు శ్రీనివాసులు,ఎర్రిస్వామి,పోలీస్ సిబ్బంది వున్నారు.



## తాగునీటి పైపులైన్‌ను మర్మత్తులు

**- వార్తాప్రభావం**

**జూపాడుబంగ్లా, జూలై 24 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి గురుకుల పాఠశాలకు కేజి రోడ్డు వెంట పైపులైన్ వేసిన విషయం తెల్సిందే. పైపులైన్ లీకేజీతో తాగునీరు కలుషితం - గురుకులానికి పొంచివున్న ప్రమాదం అనే శీర్షికన వార్తా జాతీయ దినపత్రికలో బుదవారం ప్రచురితమై వార్తకు గురు కుల పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మూర్తి స్పందించారు. పైపులైన్‌కు మర్మతులు చేయించి లీకేజీ నీటిని అరికట్టారు.ఈ మర్మత్తు పనులను ఉపాధ్యాయులు పర్యవేక్షణలో చేశారు. గతంలో పైపులైన్ మర్మత్తుల కోసం తీసిన గుంతను కూడా పూడ్చివేశారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జేసి



**నంద్యాల క్రైం, జూలై 24, ప్రభాతవార్తః**

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాను బుధవారం తన కార్యాలయంలో జాయింట్ కలెక్టరు సి విష్ణుచరణ్ మర్యాదపూర్వకంగా ఎస్పీని కలిశారు. ముందుగా జేసి పుష్పగుచ్చం అందించి జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.

## బాద్యతలు చేపట్టిన జెసి



**నంద్యాల, జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి**


నంద్యాల జిలా జెసిగా పని చేస్తున్న రాహుల్‌కుమారెడ్డి బదలీ కావడముతో అయన స్థానములో నంద్యాలకు బదలీపై వచ్చిన జెసి విష్ణుచరణ్‌బుదవారము బాద్యతలు స్వీకరించారు. అనంతరము జెసి విష్ణుచరణ్ కలెక్టరు జి.రాజకుమారిని కలిసి పష్పగుచ్చం ఇచ్చారు. అనంతరము నంద్యాలోని పలు విషయాలను కలెక్టరును అడిగి తెలుకున్నారు. అనంతరమ యస్‌పి అదిరాజ్‌సింగ్‌రానాను మర్యదపూర్వకముగా కలిశారు.

# గుండె రక్తనాళాల్లో పేరుకుపోయిన కాల్షియం

**- వృద్దుని గుండె సమస్యకు అత్యాధునిక చికిత్స - తొలిసారి రోటాప్రో రోటాబ్లేషన్ వినియోగం -కిమ్స్ హాస్పిటల్ కర్నూలు వైద్యుల ఘనత**

**కర్నూలు హాస్పిటల్, జూలై 24, ప్రభాతవార్తః**

గుండె కవాటాల్లో గట్టిగా పేరుకుపోయిన కాల్షియంను తొలగించాలంటే అంత సులభం కాదు.గతంలో దీనికి బెలూన్ అధారిత చికిత్సలు కొన్ని ఉండేవి. కానీ ఇప్పుడు అతా ్యధునికంగా రోటాప్రో రోటాబ్లేషన్ అనే సరికొత్త చికిత్స ఒకటి వచ్చింది. 73 సంవత ్సరాల వృద్దుడికి ఉన్న సమస్యను కిమ్స్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ అంతర్జాతీయ కార్డియాలజిస్టు వైద్యులు నాగేంద్ర ప్రసాద్‌తో నయం చేశారు. వివరాలు 73 సంవత ్సరాల వృదు ్దనికి చాల తీవ్రస్థాయిలో గుండెపోటు వచ్చింది దాంతో ఆసుపత్రికి తీసుకురాగ పరీక్షించి చూస్తే అతనికి లోపల కాల్షియం చాల ఎక్కువ స్థాయిలో పేరుకుపోయింది అతని వయసు ఎక్కువ కావడం, ఇతర సమస్యలు కూడ ఉండడంతో సాధారణ యాంజియోప్లాస్టి మరియు బైపాస్ సర్జిరీ చేయడం కుదరదు. దాంతో అతనికి అత్యాధునిక పద్దతి అయిన రోటాప్రో రోటాబ్లేషన్ చికిత్స చేశాం. ఇది సరికొత్త టెక్నాలజీ ఇంతకుముందు కూడ రోటాబ్లేటర్లు ఉన్నా వాటిని కాలితో పేడలు తొక్కడం ద్వారా పనిచేయించాల్సి వచ్చేది. రోటాప్రో సిస్టంను చేత్తోనే పనిచేయించవచ్చు. దీనికి ముందు వజ్రంతో చేసిన టిప్ ఉంటుంది. దాని వల్ల అత్యంత సంక్లిష్టమైన వాటిని కూడ చాల సులభంగా చెప్పుతు అత్యంత కచ్చితత్వంతో పూడికను తొలగిస్తుంది దీని వల్లరోగికి ఆరోగ్య పరమైన భద్రత మరింత పెరుగుతుంది. పొగాకు వాడడం వల్ల గుండె రక్తనాళాల్లో పూడికలు చాల త్వరగా ఏర్పడతాయి. దీనికి ముందు జాగ్రతలు ఎలా?



రక్తపోటును నియంత్రణలో ఉంచుకునేందుకు వైదు ్యలు సూచించిన మందులు వాడాలి. కొలెస్ట్రాల్‌ను ఎప్పుడు నియంత్రణలో ఉంచుకోవాలి. వేపుల్లు, కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారాలు మానేయాలి. మధుమేహం ఉంటే దాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి. జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకుంటే గుండె రక్తనాళాల్లో కాల్షియం పూడిక ఏర్పడకుండా ఉంటుంది. గుండెకు మేలు చేసే ఆహారం తీసుకోవాలి. ధుమపానం, మద్యపానం మానేయాలి. తగిన వ్యాయామం చేస్తు చురుగ్గా ఉండాలి. బరువు అదుపులో పెట్టుకోవాలి.